సాహితీస్రవంతి

కథ

పరాజితుడు

రచన: శ్రీ వీణ రాధాకృష్ణరాజు

ఒకరోజు అకస్మాత్తుగా రామిరెడ్డి బళ్ళోకి దూరాడు...! రామిరెడ్డంతటివాడు ఎప్పుడూ బడిముఖమే చూడనివాడూ... ఆ రోజువస్తే ఎలా వలకరించాలో, ఎలా గౌరవించాలో తెలియక కొంత తటపటాయించాడు విశ్వనాథం.

మిగిలిన సహోపాధ్యాయులు విస్మయనవినయంగా నమస్కార బాణాలు విసిరి, తమ కర్తవ్యాన్ని నెరవేర్చుకొన్నట్లు తేలిగ్గా గాలి పీల్చుకున్నారు.

"హెడ్మాష్టరుగారు మీరేనా...?" పిడ్డాలంగా వెలువడ్డాయి రామిరెడ్డి నోటిముత్యాలు.

"ఔనండి...!" నవనయంగా జవాబిచ్చాడు విశ్వనాథం.

నల్లబల్లపై కారణాంకాలు వేసిచూపుతూ, "కూర్చోండి రామిరెడ్డీగారూ! అన్నాడు విశ్వనాథం భాలీగావున్న తన కుర్చీచూపుతూ,

చివర్లో "గారు" అంటూగౌరవాత్మకంప్రయోగించినా కొద్దిర్లో పాఠాలు చెప్పుకొనే మామూలు బడిపంతులు తనంతటివాణ్ణి చేసి పెట్టి విలువకు గౌరవ లోపంగాను, నామర్దాగాను తోచింది, అయ్యవారు స్థాయిలోవున్న వాళ్ళెవరూ తన నింతవరకు అంత అగౌరవంగా మాట్లాడలేదు!

విశ్వనాథం వైఖరిలో ప్రత్యేకత కనిపించింది రామిరెడ్డికి. తాను తల్చుకుంటే ఏమైనా చేయగలడని విశ్వనాథానికి అంతబాగా తెలీదేమో. తాని రోజు స్వంత పనిపై ఈయన ముఖం చూడాల్సొచ్చింది. అతని వల్ల జరగాల్సిన పనులు యిప్పుడిప్పుడే కలుగుతున్నాయ్. కాబట్టి దెబ్బతిన్న అహంకారాన్ని నట్టిచెప్పుకుని, కాస్సేపు ఏవో కబుర్లు చెప్పి మెల్లగా వెళ్ళిపోదామను.

పదేళ్ళ నుండి రామిరెడ్డి పంచాయతీ బోర్డు ప్రెసిడెంటుగా ఏకవ్యక్తిపాలన సాగించి రామిరెడ్డి. అలా చెలిగిస్తూ గడించినకీర్తి కంఠంతికి ఈసారి సుబ్బారెడ్డి మూలంగా అంతిమ ఘడియలు దాపురించబోతున్నాయి.

సుబ్బారెడ్డి రామిరెడ్డికి చేలు విడిచిన పెనమామ. శ్రేయోభిలాషి! యింతకాలం తనకు చాల సన్నిహితంగానే వుంటూ వచ్చాడు. కాని కథ అర్థం తిరిగింది. తమ పద్ధయింత సన్నిహితత్వాన్ని సహించలేక కన్నుకుట్టిన పెద్ద మనుషులు పురెక్కించడం వల్లనో, లేక అకస్మాత్తుగా సుబ్బారెడ్డిలో అంకురించిన ఆదర్శాశయం వల్లనో - ఉన్నట్లుండి సుబ్బారెడ్డి ప్రెసిడెంటుగిరికి పోటీకి తలపడ్డాడు రామిరెడ్డితో. రామిరెడ్డి మొదటి పెంబరుగా ఒకే వార్డులో సుబ్బారెడ్డితో పోటీకి నిలబడ్డాడు. మొదటి పోటీలో నే సుబ్బారెడ్డిని చిత్తు చేస్తే తన ప్రెసిడెంటు పదవికి తిరుగుండదని,

రామిరెడ్డికి, సుబ్బారెడ్డి తనతో పోటీకి నిలబడ్డంతో మలేరియా జ్వరం పట్టుకున్నట్లయింది. మనసులో మనసులేక కాలుగాలిన పిల్లిలా తిరగటం మొదలెట్టాడు. రామిరెడ్డి తన పలుకుబడితో ఊరోజాకు క్షీణిస్తూంటడం గమనించక పోలేదు. అందువల్లనే ఇప్పుడు పదేళ్ళలో ఒక్కసారైనా ముఖమైనాచూసని ఎరుగని వ్యక్తులందర్నీ గుర్తుకు తెచ్చుకుని వారితోన్నేహం నెపి తన ప్రెసిడెంటు గిరికి కాంక్రీటు పునాది వేసుకోవాలనుకున్నాడు. ఆ కాంక్రీటు రాళ్ళలో విశ్వనాథం ఒకటి.

విశ్వనాథం మాదేళ్ళనాడనగా ఆ వూరొచ్చాడు, బడిపంతులుగా. కృత్రిమమైన విలువలన్నీ. అతిసహజంగానూ, బాహాటంగానూ యదేచ్ఛగానూ నేడు చలామణీ కావడం చూసి హృదయపూర్వకంగా బాధపడేవాళ్ళలో విశ్వనాథం ఒకడు.

ఆ గ్రామ జనాభా కొంచెం ఎక్కువే. విభిన్నమన స్తత్వాలను వ్యక్తిత్వాలను ప్రతిబింబం... ఆ గ్రామంలో తనకు అందరి వ్యక్తులతోనూ, వాళ్ళ మనస్తత్వాలతోనూ పరిచయముంది. ఏ కొద్దిమందితో తప్ప తక్కిన వాళ్ళందరికీ తనపై గుర్తుప్పుంది. అనవసరంగా క్కాలు పెట్టుకొని, చేతులు కాల్చుకొని ఆపసలు పట్టుకోకుండా, తీవ్రమైన వాదోపవాదాల్లోకి దిగకుండా, తన వ్యక్తిత్వానికి కిస్సుంగా నడుచుకోకుండా ఆ వూరి వాతావరణానికి అనుగుణమైన మార్పు తెచ్చుకున్నాడు. తన భోజనానికో, సహజంగా తనలో దైవత్వముంది. ఉద్రేకము అంతరతంగా పరవళ్ళు త్రొక్కుతున్నా - పైకి సౌమ్యంగా ముక్తసరిగా తనిపించేవాడు. కాలం సాధిగానే సాగుతోంది.

నలభై మంది పిల్లలుగల తరగతి గదిలో పదునగా మూడు గంటలు గడిపే సరికి బుర్ర వేడెక్కింది విశ్వనాథానికి - బడి ముగిసింది. పిల్లలందరూ వెళ్ళిపోయారు విశ్వనాథం బడి ఆవరణలో నిల్చొని ఒక చెట్టుకి క్వాన విడిచాడు. రామిరెడ్డి రాకతో గల అంతర్మథం చెదుకుతున్నాడు. సూర్యాస్తమయం కావడం...పెన్నెల వరుసోపడం తనకు తెలీకుండానే జరిగాయి. ఆలోచనల్లో వేడెక్కిన అతని మస్తిష్కం యింత చల్లగాల్లో గడిసినా చల్లబడలేదు.

ఇంటి ముఖం పట్టాడు విశ్వనాథం ... చల్లగాలి చెవులకు రివ్వునకొట్టింది. మెల్లగా అడుగువేసుకుంటూ నడుస్తూంటే రామిరెడ్డి భవంతి తగిలింది.

రామిరెడ్డి ఆ మధ్యనే తన పాత మేడను పడగొట్టించి సరికొత్తగా కట్టించుకున్నాడు. తన భవంతిని స్పెషల్ డిజైన్ చేయించుకుని. భవంతి చుట్టు ప్రహరీగోడ, ముందువేపు మెయిన్ గేటు సెట్టించుకున్నాడు. మెయిన్ గేటునుండి యింటివై అడుగుల దూరంలో వరండా పెట్టు, వరండా, డ్రాయింగ్ రూము-రెండు పడక గదులు-వంటగది దేనికది ప్రత్యేకంగా వున్నాయి. గదులన్నీ అత్యధునాతనంగా అలంకరించబడివున్నాయ్. మెయిన్ గేటునుండి వరండావరకు పుట్ పాత్ కిరువైపుల రంగురంగుల క్రోటన్స్, రకరకాల పూలమొక్కలు విరబూసి ఆదారిన వెళ్ళేవాళ్ళకి మత్తెక్కిస్తాయి వాసనల్లో. వరండా దాటుదగ్గరగా 25 కొబ్బరిచెట్లు, 2, 3 గెలలువేసిన అరటిచెట్లు, పారిజాతం పూలచెట్టు వున్నాయ్...మెయిన్ గేట్ దాటి, పుట్ పాత్ దాటి వరండాలోకి అడుగిడితే ఎవరైనా అక్కడి చేవి పెద్దవైజులో వున్న దేశ నాయకుల ఎన్ లార్జిమెంట్సు, అసువద్ద రంగులో, మొనలి దర్శంలా వుండే ఫ్రేములో, రామిరెడ్డికిగల దేశభక్తిని వెల్లడిస్తూ కనిపిస్తాయి.

రామిరెడ్డి వరండాలో వాలుచుర్చీలో సుఖాసీనుడై యున్నాడు. యింకా నలుగురైదుగురెవరో కూడుని విచ్చాపాటి మాట్లాడుకుంటున్నారు. వాళ్ళలో ఒకరైతు విశ్వనాథం అటుగుండా పోవడం గమనించి....

"పంతులుగారూ...! లోనికి రండి... వెళ్ళకుగాని..." అంటూ లోనికి ఆహ్వానించాడు. విశ్వనాథం కాస్సేపు తటపటాయించి నిర్బంధత్వాన లోనికి వెళ్ళకుండా వుండటం సభ్యతగా వుండదని, మెట్లెక్కి లోనికి వెళ్ళి, పుట్ పాత్ దాటి వరండాలో ప్రవేశించాడు.

"రేయ్... రాజన్నా ... పంతులుగారికి కుర్చీతెచ్చివేయ్...!" మెనిక్కుతలుపువైపు తంత్రిస్తు అరిచాడు. పాలేరుని రామిరెడ్డి లోపల్నించి విస్కీకర్టన్ తొలగించుకొని నల్లగా దిట్టంగావున్న రాజన్న కుర్చీ తీసి వాల్చి రామిరెడ్డి బడికేసి వేశాడు.

"కూర్చోండి... పెద్దాయా..." చేయి చూపుతూ సౌజన్య చేశాడు. రామిరెడ్డి.

విశ్వనాథం మౌనంగా కుర్చీలో కూచున్నాడు. కొన్ని నిముషాలు నిశ్శబ్దంగా గడిచాయి.

"చూడండి మాష్టరుగారూ" నిశ్శబ్దాన్ని భంగపరుస్తూ, తన ఫర్దు లాల్చీ జేబులోనుండి సరిచేసుకొంటూ, రామిరెడ్డి మొదటగా సంభాషణప్రకటించాడు.

"...మన స్కూలు వ్యవహారాలు సక్రమంగానే సాగుతున్నాయి గదూ! మీ నిరంతర కృషివల్ల - స్కూల్లో పిల్లల సంఖ్య బాగా పెరిగినట్లుంది...!" సౌమ్యంగా మొదలెట్టాడు.

రామిరెడ్డి యింతవరకు ముందెన్నడు తనతో ఇంత అప్యాయంగా మాట్లాడిన పాపాన పోలేదు. ఆ అప్యాయతకు మొదట్లో ఆశ్చర్య పడినా సవరించుకొని—

"ఏదోలెండి పూళ్ళోమేలాంటి పెద్దల సహకారంతో ఈ స్కూలు అభివృద్ధి చెందుతోంది. యిందులో నేను ప్రత్యేకించి చేసిందేమీలేదు...." అన్నాడు మెల్లగా,

"అబ్బెబ్బే, అలా అనకండి. మీరుగాక ముందు ఇది ఎలావుండేది...? పశువుల పాకలా వుండేది. మీరొచ్చిం తరువాత కస్సు తీసి మార్పించారా...ప్రహరీగోడకట్టించారా పూలమొక్కలూ అవీటాన్నుండి తెప్పించి నాటించి, ప్రత్యేకశ్రద్ధతో పనిచేయించారా? అంతసుందరంగా తయారు చేశారు బడిని. పాఠశాల వాతావరణం అలా వుండాలి. మీ రంతశ్రమపడి బడిని అంత సుందరంగా తయారు చేసి. శ్రద్ధగా పాఠాలు చెప్పకపోతే - మా పూళ్లో పిల్లలకి అక్షరం ముక్క ఎట్లా వొంటబడ్తేదయ్యా...!!"

ఈ పొగడ్తలన్నీ ఎందుకో, వాటితేమని సమాధానం చెప్పాలో తోచలేదు విశ్వనాథానికి.

కళ్ళజోడు తీసి, పంచె చెరుగుతో తుడిచి, మళ్ళీ తగిలించుకొంటూ అందుకున్నాడు రామిరెడ్డి—

"అసలు మీరు గదండీ బడిని ఓ రీతికి తెచ్చింది. మీరు స్వయంగా మీ గృహకృత్యాలు చూసుకుంటూ, అటు పాఠశాల నడుపుతూ, రాత్రి పాఠశాలలో 2 వందల మంది పదోతరగతి చదువుతూ, వ్రాయనూ నేర్పారంటే మీ ఓపికకు, విద్య గరపడంలో మీకుగల ఆసక్తికి అభినందించకుండా ఎలా వుండగలం. మొదట్లో మన వంచాయతీ బోర్డు రైజ్రీలో వార్తా పత్రిక చదివిన పాపాన ఎవరైనా పొయ్యేవారా? యిప్పుడు నాలుగు కాపీలు తెప్పిస్తేగాని చాల్దంలేదు... నిజంగా మీ లాంటి చేష్టాపరు మా పూళ్ళో వుండటం మా అదృష్టం...మీకు ఏ కొరతా రాకుండా అన్ని పనులు చూడ్డం-మావిధి." అన్నాడు దీర్ఘోపన్యాసం ముగించి క్వాన విడుస్తూ.

"నామీదవున్న అభిమానంకొద్దీ మీరలా అంటున్నారు. ఈ పూళ్ళో మీ అందరి సహాయ సానుభూతు లుండబట్టి నేను ఏ కొరతాలేకుండా జీవితం సాగిస్తున్నాను..."

"పాపం పంతులుగారు ఎంత కష్టపడితే మాత్రమేం ఫలం. ప్రభుత్వం నాలుగు డీతరగాళ్ళపైనా పెంచుతారా గడ్డిపరకా..! ఒకవేళ ఒకటో ఆరో పెంచితేమాత్రం ధరలు దెరక్కుండా పూడుకుంటాయా..." వాళ్ళలో ఒక రైతు పంతులుపట్ల అయాచితమైన సానుభూతిని ప్రకటించాడు.

ఆ పలుకులు ఒక విధంగా సానుభూతిగా వున్నవాడిగా తగిలాయి. విశ్వనాథానికి సమాజంలో తన వుద్యోగానికి, తనకు గల హీనతను పేలెట్టి చూపినట్లయింది. నని మంచి చక్కగా అట్టలేసుకున్నవాళ్ళ మధ్య ఒక చిరుగు చొక్కా ధరించిన వ్యక్తికి ఎలా వుంటుందో అలా కించ పడ్డాడు విశ్వనాథం. ఈ అప్రస్తుత ప్రసంగాలకు, అయాచిత పొగడ్తలకు విసుగ్గా వుంది. అక్కడ తన మనుగడను ముఖంలో ప్రతిబింబింపజేయడం ఏ మాత్రం భావ్యంకాదు...వీటన్నిటికీ కీలకం కొద్ది కొద్దిగా అవగాహన కొస్తూంది.

పంచాయతీబోర్డు కార్యాలయంనుండి రేడియోలో వార్తలు ప్రసారమౌతున్నాయి.

"పంతులుగారు,మూడేళ్ళలోనే లేబిపలుకు బడి సంపాదించుకున్నారు. ఈయన తల్చుకుంటే మనకు వందాయాలై, రెండొందల ఓట్లు సులభంగా వేయించగలరు - "అసలు సంగతి బైటపెట్టాడు మరొకాయన. యిదన్న మాట వీరందరి సానుభూతికి. అప్యాయతకు, పొగడ్తలకు కారణం. రామిరెడ్డి. సుబ్బారెడ్డితో ఈ వార్డులో పోటీచేస్తున్నట్లు తాను మాటాయా విన్నాడు. రామిరెడ్డి దెగ్గరానికి నలిసిన ప్రకాశిక రూపొందించుకుంటున్నారన్నమాట! కృత్రిమమైన తనఆప్యాయతను, మాటల్ని మరింత పెంచదల్చుకో లేదేమో రామిరెడ్డి.

"చూడండి విశ్వనాథంగారూ! మీ నిజాయతీకి, విద్యాభివృద్ధికి మీరు చేసే కృషిని గుర్తించి ఒక చెకరం పొలాన్ని మనపూరి ప్రజల తరపున మీపేర వ్రాయించాలనిరెండు రోజుల్రితమే నిర్ణయించు కున్నాం! యిక మీ కృషిని ఎలాంటి ఆటంకాలు లేకుండా మీరు సాగించవచ్చు. ఈపూరికి మీరు చెన్నుపూసవాంటివాడు. మీరు సంతృప్తిగా వుండాలని మా కోరిక...!" అన్నాడు కొంత గంభీర్యాన్ని గొంతులో కనబరుస్తూ.

రామిరెడ్డి ఎరకు విశ్వనాథం లొంగిరాలేదు, అంటే తాను ఎకరా పొలం తన పేర రాయించుకొని రామిరెడ్డికి ఓట్లేయించి ఎలక్షన్‌లో గెలిచేలా చూడాలన్నమాట! యింతవరకు రామిరెడ్డి ప్రకాశకని మాత్రమే తెలుసు...యిప్పుడు చమత్కారి - కార్య సాధకుడు అని గూగా తెలిసొచ్చింది విశ్వనాథానికి.

"నాకెందుకులెండిపొలాలూ...ఇబ్బందులూ, బడిపంతులుకు ఈబాధలబండి అంటాలేకుండా వుంటేనే మంచిది, ఈరోజు ఈ పూరు... రేపు మరోవూరు, పూళ్ళన్నీ తిరగ వలసిన బడిపంతులుకు ఈ ఆస్తి పాస్తి రెండుకు చెప్పండి -"నిష్కర్షగా చెప్పాడు విశ్వనాథం.

ఈ మాటలకు రామిరెడ్డికి కొంత చుర్రు మంది.

"మీకు పొలం అక్కర్లేదంటున్నారు. పోనీలెండి. ఈ వార్డులో అతడుపక్షం ఒక వందయాభై ఓట్లుమీరనుకుంటేసులభంగానేయింతగలవు ఎవరికైనా. ఆ ఓట్లు నాకే వేయిందతంలో మీ కేమీ అభ్యంతరం లేదనుకుంటాను. ఈ పరిస్థితిలో మాకు సాయం

(మిగతా 4 వ పేజీలో)

అమృత కలశం

ఇంకా నమ్మకముందా నేస్తం!
ఈ కాంగ్రేసు 'సవమోహిని',
నీకు పంచుతుందని అమృతం

నీ కోర్కెలు ఫలించి,
నీ ఆశలు కుసుమించి,
సుఖమయ మౌతుందని జీవితం
ఇంకా నమ్మకముందా నేస్తం?

ఆనాటి అసురులవలె,
ఆటవిక మనస్తత్వం గలవారు
అజ్ఞానులు, అల్పసంతోషులు
తరతరాటి ప్రజలుదొరనినిరూపించాలి
తరతరాలకాని కిక యవనిక దించాలి

నిజాన్ని గమనించు నేస్తం
దగాను గుర్తించు నేస్తం
సాగర మథనంలాంటి
స్వాతంత్ర్యోద్యమంలో
బాధలను, కష్టాలను
భరించాము అందరము
చెలరేగిన హాలాహలాన్ని
సేవించాము అందరము
ముక్కంటిలా ఎవ్వడు
ఒక్కడే త్రాగలేదుగదా!
తరతరాల కాంగ్రేసువాళ్ళు
ఎలా లేస్తున్నారోచూడు
తామే కష్టించినట్టు
తపదే ఆ అమృతమన్నట్టు
ప్రణాళికల పేరుచెబుతూ
ప్రగతిని సాధిస్తున్నామంటూ
అమెరికా యిచ్చిన బియ్యంతో
అన్యదేశాలిచ్చిన అప్పులతో
ఒంటిపూట కూడు పెడుతున్నారు
ఉండడానికి 'ఫుట్‌పాత్' చూపుతున్నారు

అనుభవిస్తున్నావుగా నేస్తం
యమయాతనలు సమస్తం
ఎదురించమని చెబుతున్నాను
నిదురించవద్దని మనవి చేస్తున్నాను
కష్టపడే మనకందరికి
కడుపునిండా భోజనం
విశ్రాంతికొక గృహం
సంపాదించు కోవడానికి
సంఘటితం కావాలంటున్నాను
మోహినీ రూపాన్ని జూసి
మోహపోవద్దంటున్నాను
వశపరచు కోవడానికి చేసే
వగలకు లొంగవద్దంటున్నాను
మాటలలో ఇక్షురసం
మనసులలో చేదు విషం
బాగా గుర్తించు వారి
వగటివేషం, పచ్చిమోసం
అందుకే వినతి చేస్తున్నాను
ముందుగా జాగ్రత్తపడమని
జారిపోనివ్వకీ అవకాశం
జారితే - తప్పదు యమపాశం.

— ఇందిర

ముక్తి

శ్రీ పెద్దిభొట్ల సుబ్బరామయ్య

పూర్వ కథ

తాను చెయ్యని నేరానికి వెంకటాద్రి జైలు శిక్ష అనుభవించి భయటకు వచ్చాడు. వచ్చేసరికి అతని శిక్షకు కారకులయిన బాబూరావు ముఠా అతనిని మచ్చికచేసుకో చూసింది. కాని, అతడు వారికి దూరంగానే వుండ...వాడు. నీతిగా బ్రతకాలనే వెంకటాద్రి ప్రవర్తన ఆ ముఠారు నచ్చలేదు. వారాతడు జీవితాధారంగా తొక్కుకుంటున్న రిక్షా దొరక్కుండా చేశారు. ఎక్కడా పనిలేదు.

వెంకటాద్రి భావమరిది అప్పారావుకి నిత్యవిసీతుల పట్టింపు లేదు. సులభంగా రోజు గడిపెయ్యడం అతని ఆశ, అతడిని బాబూరావు మచ్చిక చేయడం ప్రారంభించేడు వారిద్దరూ మాట్లాడుకోవడం వెంకటాద్రి మిత్రుడూ హితచింతకుడూ అయిన రత్నం చూశాడు.

వెంకటాద్రి "ఇప్పుడింటికి పోబోతున్నానా! ఇవన్నీ ఎందుకు"అంటూ వుంటే రత్నం " తినవయ్యా! నీఅదృష్టం యిట్టాగా చెల్లెలు దొరకటం...ఎప్పుడింటి కొచ్చినావేవో వారటి తినిపెంటనుంచా దొరలకులే...ఇంటికెళ్ళిఅన్నం తినేందుకేమిఅడ్డంరాదులే..." అన్నాడు.

వెంకటాద్రి "అరెట్టా! ఆకలి బాధ్దూ అన్నాడు.

రత్నం "కాకేం! అదే అపుకుంటి నిక్షేపంలాగా. అసలు పైన్సు ప్రకారం పొట్టకో అన్నిటికీ వేరు వేరు సంచులుంటాయట. మనం అన్నంతినేముందు గారెలు తిన్నాపనుగో అని గారెల సంచీలో కెళ్ళిపోతాయ్. పులుతిన్నాపనుకో అని చాటి సంచీలోకివెళ్ళి కూచుంటయ్ రాబట్టి ఒకదాని, కోసంవంటోటి మానెయ్యక్కర్లేదన్నమాట" అన్నాడు.

ముగ్గురూ పెద్దగా నవ్వుసున్నారు. రత్నం కొనుకు చొక్కా చివరతో ముక్కుతుడుచుకుంటూ కళ్ళు పెద్దవి చేసుకుని చూస్తూ నిలబడ్డాడు.

చింతాలు: "సాయంకాలం ఓసారి మీ యింటికి వొస్తాం, 'నాకు కోడల్ని కనమ'ని వొదిన్ని అడగాలి. పైగా కాన్నాళ్ళయింది మీ యింటికొచ్చి..." అన్నది.

వెంకటాద్రి "తప్పకుండా రా అమ్మా! నువ్వూ రావయ్యా రత్నం..." అంటూ లేచాడు. చింతాలూ,రత్నం అతన్ని గుమ్మం దాకావచ్చి సాగనంపారు.

అతడు నడుస్తూనే ఆలోచనలోపడ్డాడు, అతని మనసులో చంద్రమ్మ మెదిలింది. చింతాలు అన్నమాటలు చెవుల్లో మళ్ళీ విని పించాయి. "చిట్టిబాబును తక్కువగా చూస్తుం దని దిగులుపడకు!" అని అడిగిందామె. తనకు తెలియకుండా మనసులో ఏమూలనో యీ అనుమానం యిన్నాళ్ళు దాగివున్నట్టే అని పిస్తున్నది. కాని చంద్రమ్మ ఉత్తమురాలు. ఆమె సూరైనా, నూరు అరైనా ఆమెకు చిట్టిబాబుమీద ప్రేమ, అభిమానం తగ్గవు. తమ యిద్దరినేగాక యింటిల్లిపాదికీ కళ్ళలో వెలుగువంటివాడు చిట్టిబాబు. చంద్రమ్మను గురించి ఆ దిగులు తనకుండటం చాలా దారుణం అనిపించింది వెంకటాద్రికి. అరుదు తెలికపడిన మనసుతో యింటివైపునడిచాడు.

ఆ సాయంకాలం ఇంటిదగ్గర చంద్రమ్మ చిట్టిబాబు బుగ్గలు పట్టుకుని తల దువ్వుతూ కూచున్నది. అతని లాగూతేబులలో విశ్వేరు గోలీలుగలగలలాడుతున్నాయి. "ఎప్పుడెప్పుడు వీళ్ళికి పెళ్ళి చేసేహితులతో ఆడుకుందామా" అని అతను ఆరాటపడి పోతున్నాడు.

"తొందరగా కానివ్వు ... నేనాడుకోటానికి పోవాలి" అన్నాడతను.

ఆమె "ఉండుబాబూ! చక్కగా తల దువ్వుకుని ఆడుకునేందుకుపోతే అందరూ నిన్ను మంచిపిల్లవాడి వంటాను. చింపిరి జుట్టుతోపోతే యాక్సిలార్! ఎవరీ మురికి పిల్లవాడు" అనుకుంటారు. వుంతమ్మపరి కడలకూ ... ఇప్పుడు అద్దంలో చూసుకో ఎంత బావున్నావో..." అంటున్నది.

చిట్టిబాబు అద్దం ముక్కలో మొహం చూసుకుంటూ "ఇంత నూనె రాశావెందుకూ! మొహమ్మీదికి కారుకుంది అసహ్యంగా" అన్నాడు.

చంద్రమ్మ "ఊ! ఇక చెళ్ళు. పెంద రాపోరా..." అన్నది. చిట్టిబాబు అప్పటికే గుమ్మందగ్గరికి పరుగెత్తి పోయాడు.

వెంకటాద్రి లోపలికి వచ్చి నిట్టూరుస్తూ కూచున్నాడు, చంద్రమ్మ భర్త వంక చూస్తూనే సంగతి అర్థం చేసుకుంది. "పని దొరకలేదా?" అని అడిగే అవసరమే లేక పోయింది. నెమ్మదిగా లేచి లోపలికి వెళ్ళి గ్లాసుతో మంచినీళ్ళు తెచ్చియిచ్చి అక్కడే క్రింద కూచున్నది. వెంకటాద్రి నీళ్ళు తాగి గ్లాసు క్రింద వుంచి భార్య వంక చూశాడు. ఆమె నవ్వింది.

ఆమె సుడుల చెమటపట్టి కుంకుమబొట్టు కడగుకున్నది. ముఖంలో అలసట కనిపిస్తున్నప్పటికీ పెదవులమీద దరహాసం మాత్రం చెక్కుచెదరటంలేదు. వెంకటాద్రి ఆమె చేతిని అందుకుని నిమురుతూ ఆమె వంక ప్రేమగా చూశాడు.

అతను ఒక్కక్షణం ఆగి "పొద్దుటి నుంచీ. యిప్పటిదాకా కాళ్ళబిగేట్లు తిరిగాను, ఎక్కడా పనికొరకలేదు. మనదగ్గరున్న డబ్బంతా అయిపోతున్నది" అన్నాడు.

చంద్రమ్మ నిట్టూర్చింది. చేతిలో దువ్వెన పళ్ళు గోటితో రాస్తూ అలాగే కూచ్చుంటి పోయింది.

అంతలో అప్పారావు హడావిడిగా లోపలికివచ్చి" ఇద్దరూ తీరికగా కూచున్నారే...ఏమిటీ విశేషం?" అని అడిగాడు.

వెంకటాద్రి నవ్వుతూ "ఏమీలేదమ్మా! పూలరంగడిని, ఖుషీగా తిరుగుతాడు. సినిమాలు చూస్తాడు. బిజినెస్‌లుచేస్తాడు, నేనూ వున్నాను, ఎందుకూ? కోజాలతరబడి బజార్లవెంట తిరుగుతున్నాను. పనిదొరకడం లేదు..." అన్నాడు.

అప్పారావు కూచున్నాడు. "పని! పని! ఎంతమందికని పనులు దొరుకుతాయి? అందరూ చేసి విరగబడి పోయేంత పను లేమున్నాయి అసలు. పనిచెయ్యకుండా తిరిగే వాళ్ళు ఎప్పుడూ కొందరుండి తీరాలి." అన్నాడు

చంద్రమ్మ విసుగులో "పోరా! వెధవ సిద్ధాంతాలూ నువ్వూను." అన్నది.

అప్పారావు చేతులూపుతూ "నేనుచెప్పేది నీ బోటి వాళ్లకసలు అర్థంకాదులే" అంటూ వెంకటాద్రి వంక తిరిగి గంగిరెద్దులాగా పుట్టినప్పటినుంచీ, చచ్చేదాకా ఎంతసేపటికీ ఏదో ఒక దాకిరీ చెయ్యడమేనా? ఎప్పుడింత సుఖపడేది నువ్వు? 'పని, పని' అని కలవరించేవాడివీ నువ్వాక్కడివే కనిపిస్తున్నావునాకు, ప్రపంచంలో అందరూ అసలు పని చెయ్యకుండా. కష్టపడకుండా బతుకుదామని చూస్తున్నారు. కొందరట్లా బ్రతుకుతున్నారుకూడా. ఇక ఇరవై నాలుగ్గంటలూపని చేసి, లేనిష్టపు దానికోసం కలవరించే నువ్వు ఎవర్ని ఉద్ధరిస్తున్నట్లు? అన్నాడు ఉపన్యాసధోరణిలో.

వెంకటాద్రికి కొంచెం కోపంవచ్చింది. అయితే నన్నుహూడా ఆ సన్నాసి వెధవలతో పాటు, మూడుముక్కలాటఆడి ఏమీతెలియని వాళ్ళను దోచుకోమంటావా? తాడాట ఆడమంటావా? జేబులు కొట్టమంటావా? సినిమా టిక్కెట్లు బ్లాకులో అమ్ముకుని డబ్బు చేసుకోమంటావా? లేకపోతే ఆ దాబూరావుగాడిలాగా అడ్డమైన పనులూ చెయ్యమంటావా?" అన్నాడు విసుగుగా.

అప్పారావు ఏమీ మాట్లాడలేదు. వెంకటాద్రి మళ్ళీ కంఠంతెచ్చి "నువ్వనుకుంటున్నావేమో! తెగించి దిగినట్లయితే నాముందు మీరెవరూ పనికిరారు. ఏమీతెలీని అమాయకులను దోచుకోవడంకాదు. నేను వీళ్ళనే దోచుకోగలను, తలచుకుంటే..." అన్నాడు.

అప్పారావు మెదలకుండా, వెధవ కదపకుండా కూచ్చుండిపోయాడు. అంతలో ఎవరో బయట వచ్చిన అలికిడికాగా అతడు తొంగిచూసి "అమ్మ బాబోయ్! యట్టాలు దిగుతున్నారు..." అన్నాడు.

వెంకటాద్రీ, చంద్రమ్మా అటుచూచారు. రత్నం పిల్లవాణ్ణి నడిపించుకుని లోపలికి వచ్చాడు. అతని వెనకనే చింతాలు లోపలికి వస్తున్నది.

చంద్రమ్మ మొహం వికసించనాలేని "రండి రండి" అన్నది. వెంకటాద్రి రత్నం వంకచూసి "కూర్చోవయ్యా" అంటూ తన పక్కన చోటు చూపించాడు.

రత్నం కూచ్చుంటూ అప్పారావును పలకరించి "బాగున్నావా? మాకు వెళ్ళి పప్పన్నం ఎప్పుడు పెట్టిస్తావు" అని అడిగాడు.

అప్పారావు తలవంచుకున్నాడు. చంద్రమ్మ నవ్వుతూ "ఆఁ! ఇప్పుడు వాడికొక్కటే తక్కువ...మిగిలిన లక్షణాలన్నీ వున్నాయి" అంటూ చింతాలును లోపలికి తీసుకువెళ్ళింది.

చింతాలు చంద్రమ్మ దగ్గరగా కూచ్చుని "ఏవఁమ్మో వొదినా! మళ్ళీ ఆ నరుమానికి మీ యింట్లో ఉంటావో, ఉండవో! నాకు కబురంపి రావడం ఒకవేళ అటూఇటూ బాగుండదే చెప్పివుండడం మంచిదని చెప్పేస్తున్నాను. నాకు కోడల్ని కనియివ్వాలి... లేకపోతే ఒప్పుకునేది లేదు." అన్నది.

చంద్రమ్మ నీగ్గుపడుతూ నవ్వింది. "ముసలమ్మ ఏమీ" అనిఅడిగింది చింతాలు.

"ఎక్కడికో వెళ్ళింది... కబుర్లాడుకునేందుకు అని చెప్పింది చంద్రమ్మ.

ఇవతల మిగిలిన యిద్దరూ 'పని'గురించి మాట్లాడు కుంటున్నారు. రత్నం అంతానిని కొంచెం ఆలోచించి "లేపాకసారిరా. రాత్రికి ఆయనతో మాట్లాడి పొద్దున్నే మావాడిచేత కబురంపుతాను." అన్నాడు.

వెంకటాద్రి ఆర్ద్రస్వరంతో "బావ్యాలు! ఏదో తెరువు చూపించినట్టవుతుంది. చచ్చి నీ కడుపున పుడతాను. ఆ పని చేసి పెట్టు" అన్నాడు.

రత్నం కొంచెం కొచ్చుకుని "ఆదేమిటి వెంకటాద్రీ! నువ్వట్లా మాట్లాడకూడదు. నీకంటె చిన్నవాణ్ణి నేను..." అన్నాడు.

వెంకటాద్రి "అయినాసరే...ఇప్పుడు బలే కష్టంగా వుంది నాకు. ఒకపక్క యిల్లు గడవాలి...దీనికేమో కాన్వెంటుబాట్చీరోలులు. అంతా డబ్బుశోపుంది...నేను వచ్చేటప్పుడు తెచ్చిన డబ్బంతా అయిపోయినట్టే. ఇక

(మిగతా 4 వ పేజీలో)



ఆంధ్రకు ఏజంట్లు: ఎడ్రేడ్ ప్రమోషన్ కార్పొరేషన్
పో. బాక్స్ 350, విజయవాడ-2

FOR THE HOME

RUBBER & PVC INSULATED CABLES & FLEXIBLES.

FOR THE FACTORY

RUBBER & PVC INSULATED CABLES AND FLEXIBLES AND I.I.K.V PVC POWER & CONTROL CABLES.

FOR TRACTION

GROOVED CONTACT WIRE AND STRANDED AND SOLID COPPER WIRE & CADMIUM COPPER CATENARY.

FOR TRANSMISSION



AAC AND ACSR AND SOLID ALUMINIUM WIRES.

FOR THE INDUSTRY



ENAMELLED WIRES AND PAPER/COTTON COVERED WIRES AND STRIPS.

for all purposes

NICCO

WIRES & CABLES

TO RELEVANT ISS & BSS

for Dependability & Durability

WIRES CABLES

THE NATIONAL INSULATED CABLE CO., OF INDIA LTD.

NICCO HOUSE, 2 HARE STREET, CALCUTTA-1
BRANCH: KASHMERE GATE, POST BOX NO. 1644, DELHI

వీటెంట్లు వున్న ప్రదేశాలు:

బొంబాయి * మద్రాసు * గౌహతి * పాట్నా * లక్నో
కాన్పూర్ * కటక్ * రూర్‌కెలా * జబల్‌పూర్ * నాగపూర్
సికింద్రాబాద్ * బెంగుళూరు * కోజికోడ్ * ఎర్నాకులం
కొట్టాయం * త్రివేంద్రం.

ఆదివరాహమూర్తి

మధ్యప్రదేశ్ 'సాంచీ' నందలి శిల్పానికి ప్రతికృతి

— శ్రీ వాసకి నాగవర్

పరాజితుడు

(శ్రీ వేదీ తరువాయి)

పోస్టు.ఉత్తరోత్తర నా సాయం మీ కెంతయిన పనికొస్తుంది. ఈ వదిరోజులు మాత్రం బడికి వెళవైనా పెట్టి ఎన్నికల్లో సాయం చెయ్యండి." అశ్చర్యపడ్డ రూపంలో అన్నాడు రామిరెడ్డి.

ఈ అశ్చర్యపడ్డ విశ్వనాథం హృదయాన్ని క్షణపరిచింది.రామిరెడ్డి భోరణి చూస్తేతన్ను పులపంతం చేసయినా ఎన్నికల ప్రచారంలోకి దింపేట్టు తోచింది. వెంటనే అతడీప్రత్యర్థి సుబ్బారెడ్డి స్మృతి పథంలో మెరిశాడు.

వాస్తవానికి రామిరెడ్డికంటే సుబ్బారెడ్డి ఎన్నో విధాల మంచివాడు. తనకు సన్నిహితుడు. తనపై గురుత్వం కలవాడు. తను మంచన్నది ఏం తెబ్బైనా తు.వ. తప్పకుండా ఆదరిస్తాడు. ఎడతెగని వర్షాల్లో పైకి పుట్టకుండా మొత్తం పాఠశాలలకవసరంలేకపోతే,ఉదయం ఎవరి సహాయము లేకుండ సుబ్బారెడ్డి స్వయంగా కట్టించాడు. జడిచుట్టూ ప్రహరీగోడ కట్టించి బడిని అభివృద్ధి చేయడానికి ఎన్నో విధాల తోర్పడ్డాడు, యువజన పాఠశాలను ప్రారంభించినప్పుడుమంచిప్రోత్సాహమిచ్చి అందుకు కావలసిన ప్రాథమిక సౌకర్యాలన్నీ కలుగజేశాడు. విశ్వనాథం యువకుల నుద్దేశించి ఆకర్షణీయంగా చేసే ప్రబోధనాలలోనుబ్బారెడ్డిగూడ వినియోగించుకొని తగిన లోకజ్ఞానంకూడ సంపాదించాడు.

పోతే, గ్రామ ప్రజలను సుబ్బారెడ్డి బాగా ఆకర్షించాడు. పరకాయతీర్థాన్ని పెంబడుగా ప్రజలమధ్య నిలబడి గ్రామ సౌకర్యాలను పరిరక్షించుకొని సాధ్యమైన పనులన్నీ చేయించాడు. సుబ్బారెడ్డిమూలంగా జరిగే అభివృద్ధిని రామిరెడ్డి గమనించనే లేదు. (ప్రాసిదేంటు' అనే హోదా నెత్తిన వేసుకొని అందుబాటులో వున్న అలాగా జనంపై అధికారం చలాయిస్తూ జాదాలు, కోరికలందాలు అతుకుతూ ఊరి విలాసంగా కాలక్షేపిస్తాడు. ఇలాంటి రామిరెడ్డి ప్రజాభిమానాన్ని ఎలా చూరగొనాలో తెలుసుకోనేటట్లు. తనకత్తికి ఎదురులేదనే గ్రామత్తతలో వుండి పోయాడు. ఏ విధంగా చూసినా సుబ్బారెడ్డి స్థోగ్యుడుగా ప్రజోన్ముఖుడుగా కనిపించాడు. విశ్వనాథానికి. ఏమైనా సరే సుబ్బారెడ్డివైపు గట్టిగా ప్రచారం చేసి సుబ్బారెడ్డినే గెలిపించాలను కున్నాడు. కాని మరుక్షణంలోనే నీళ్ళుగారి పోయాడు. తన పుత్రవాత్సల్యంతా ఒక్కసారిగా అంతరించి పోయింది. కౌంటరపాటులో తాను చేసుకున్న నిర్ణయాన్ని మార్చుకున్నాడు-కారణం-తాను వెలగబెడుతున్నదిబడిపంతులు వుద్యోగం !!! తాను ఎన్నికల్లో పాల్గొనడం తన వుద్యోగానికే ముప్పు - అన్న సత్యం తలుపుకు అతని హృదయానికి తట్టింది. ఇక వేళ ఎన్నికల్లో పాల్గొన్నా రామిరెడ్డి పక్షం వ్యక్తి సమితిప్రెసిడెంటైతే తనను ఏ శంకరగిరి మాన్యాలకో బదిలీ చేయించి అతని పగ చల్లార్చు కుంటాడు.

ఏ క్షణంలోనైనా రామిరెడ్డికి, సుబ్బారెడ్డికి ఎన్నికల యుద్ధం అటుంచి ప్రత్యక్ష యుద్ధం జరిగే అవకాశాలున్నాయి: ఈ పరిస్థితుల్లో సుబ్బారెడ్డి పక్షమే తొక్కితే, తనకు సుబ్బారెడ్డి పక్షమంతా అండగా నిలిచినా ఒక ఉపాధ్యాయుడుగా ఆయన చేయడం తనవృత్తి ధర్మానికే విరుద్ధం, ఉపాధ్యాయలోకానికే అవమానం... అపనింద : ! కనుక ఎట్టి పరిస్థితుల్లోను తాటస్థ్యం వహించడమే శ్రేయోదాయక మనుకున్నాడు. ఒక వేళ సుబ్బారెడ్డి అడిగిన పరిస్థితులన్నీ వివరించి తను తటస్థంగా వుండటానికి సుబ్బారెడ్డిని ఒప్పించి గండెలపై బరువు దింపుకోవాలను కున్నాడు విశ్వనాథం.

మంచి చెడ్డలు బేరీజు వేసింతర్వాత నిర్మలంగా అందుకున్నాడు విశ్వనాథం—

"రామిరెడ్డిగారూ. దయచేసి నన్నింతటిలో వదిలెయ్యండి. పూరిలో ఏ ఒక్కరి పక్షమూ నేను చేరకూడదు. అది నా వుద్యోగ ధర్మానికే విరుద్ధం. విద్యాభివృద్ధి కుంటుపడుతుంది. నా పని పూర్తి పిల్లలకు, వీలయితే పెద్దలకు విద్యనేర్పి, విద్యాభివృద్ధికి కృషి సల్పడం వరకే : అయినా తొమ్మిదో వందల పిటిష్లున్నూ ఈవాస్తవలో మీకు నా సహాయం ఏ పాటిది. పైగా నేను ఈపూరివాణ్ణిగూడాకాదు. ఎవరూ మీకు మించిపోరు. దయచేసి నన్ను అనవసరంగా రచ్చకీడ్చకండి - క్షమించండి." అంటూ లేచాడు, విశ్వనాథం యింటికి పోవడాని కుద్యుక్తుడై.

మెట్లు దిగివస్తుండగా-

"మరోసారి ఆలోచించుకో విశ్వనాథం. యింటికో నిన్ను మేము పదలిపెట్టం. మాకు అనుకూలంగా కలిసిరాకపోతే కలిగే ఫలితాలు వూహించుకోలేని వాడివికాదు నువ్వు...." రామిరెడ్డి పక్ష వ్యక్తి అన్న మాటలుమోటుగా తాకాయి...కాని విశ్వనాథం ఆగకుండా ఆడుగులు ముందుకు గబగబవేసి, గేటు తోసుకుని వెన్నెట్లో రోడ్డుమీద పడ్డాడు.

బుర్రలో ప్రవహించే ఆలోచనలవేగంతో బాటు విశ్వనాథం కాళ్ళుగూడ వేగాన్నందుకున్నాయి. అతని మనసంతా కలత బారిపోయింది.

రామిరెడ్డి తనతో మాట్లాడుతూ వుండటం అందులో గంటయినా మాటలుముగియకుండా వుండటం గమనించిన సుబ్బారెడ్డి పక్షం వ్యక్తి ఎవరో సుబ్బారెడ్డికి అందజేశాడు తన లోపలే !

సుబ్బారెడ్డి తన యింటి వరండాలోనే తిష్ఠ వేశాడు, విశ్వనాథం వెళ్ళేటప్పుడు పిలిచి విషయం కనుక్కుందామని, కాని సుబ్బారెడ్డి అను కొన్నట్లు జరగలేదు. తను పిలిచేందుకు క్కూడా వీల్లేనంత వేగంగా, మౌనంగా విశ్వనాథం తన యింటి వరండాను దాటి పోతున్నాడు. తన కళ్ళవుడే తన వైపు ముఖమైనా ఎత్తి చూడకుండా పోతున్న అతన్ని "వంతులుగారూ !" అని కేకేశాడు. కాని పుడెదు ఆలోచనలతో పోతున్న వంతులు చెవుల్ని తాకలేకపోయిందా కేక. బలమైన గాలికెరటం ఒకటి సుబ్బారెడ్డి కేకను దూరతీరాలకు తీసుకపోయింది. రామిరెడ్డి వరండాలో జరిగిన సంఘటనలతో తీవ్రమైన ఆలోచనలకు గురైన విశ్వనాథం ముఖంలో తన వైన విముఖత స్పష్టంగా కన్పిస్తున్నట్లు భావించుకున్నాడు సుబ్బారెడ్డి.

వంతులు తన పిలుపుకు జవాబివ్వకుండా వెళ్ళడంతో సుబ్బారెడ్డి శరీరమంతా విద్యుత్తు ప్రవహించి నట్లైంది, విశ్వనాథం అంటే మొదటిసారిగా ఏహ్యభావం చోటుచేసుకుంది సుబ్బారెడ్డి హృదయంలో.

విశ్వనాథం తనవూరు వచ్చింది మొదలు అతనికి తాను ఎన్నోవిధాల సహాయపడ్డాడు. వరుసగా ఐదు మాసాలు జీతాలు రాకపోతే తన యింటి ధాన్యాగారం నుండి గింజలుకొలిచాడు విశ్వనాథం సంసారానికి. అతని బిడ్డ చావు బ్రతుకులలో వున్నప్పుడు సమయానికి డబ్బు లేక పోతే తనే పట్టణం తీసుకెళ్ళి వందదాకా ఖర్చుచేసి బిడ్డను బ్రతికించాడు. అతని యింటి పాత స్థంభం కూలిపోతే కొత్తస్థంభాన్ని నిలిపే సమయంలోస్వయంగాతాను ఓకుబంపట్టాడు. విశ్వనాథం అంటే యువకుల్లో వూళ్ళో నదభిప్రాయం ఏర్పరచింది తను : ఎన్ని విధాల చూసినా అతని సుఖజీవనానికి, మనుగడకు కారకుడుతను. ఈ పరిస్థితుల్లో తన కనుకూలంగా వుండి తను చేసే పనులకు చేయూత నివ్వ వలసిన విశ్వనాథం ఈ విధంగా మారిపోతాడా ? కృతఘ్నుడు : అనుకున్నాడు సుబ్బారెడ్డి మనసులో అవమాన భారంతో నరనరం పూగిసలాడింది.

యింతలో వర్షంగాలు దూరం నుండి తన వేపు చూసి నవ్వుతూ గంతులేస్తూ వస్తున్న విశ్వనాథం ఎనిమిదేళ్ళ కొడుకును చూసి తిరిగి అతని మీద హృదయాంతరాళాల్లో, ఏలోతుల్లోనో అత్మీయత విశ్వాసంజనించాయి. కాని విశ్వనాథం కొడుకు తన్ను సమీపించక ముందుపే. విశ్వనాథం రామిరెడ్డి దగ్గర మూడువేలు పుచ్చుకొని అతనిపక్షాన చేరిపోయినట్లు సుబ్బారెడ్డి తరవు వ్యక్తి సుబ్బారెడ్డికి వర్తమానం అందజేశాడు.

నిన్నటుకు గాలి తోడైంది - తన అవమానం చేల్ల పాతకొంది. ఎంత మారిస్తే మాత్రం మూడువేలు పుచ్చుకొని తనచేసిన మేలంతా మరిచి తనకు ద్రోహం తలపెడతాడా? - పట్ల కొరికాడు—

దూరం నించి వస్తున్న విశ్వనాథం కొడుకు సుబ్బారెడ్డిని సమీపించి ఒక చీటీ యిచ్చాడు.

సుబ్బారెడ్డి మతలబు విప్పాడు. అందులో- "ప్రియమైన సుబ్బారెడ్డి.

నేను స్కూలుకు సెలవుపెట్టి మావూరు వస్తున్నాను. దయచేసి మీరొకసారి వస్తే అన్నీ వివరంగా మాట్లాడుకోవచ్చు.

ఇట్లు,

మీ విశ్వనాథం

విశ్వనాథంగార్ని తనకందిన వర్తమానం! అకస్మాత్తుగా అయ్యవారి ప్రయాణం...!! కొంతసేపు కనుబొమలు ముడివడ్డాయి సుబ్బారెడ్డికి - సుదీర్ఘమైన ఖ్యాన ఒకటి పిడినాడు - యిక విశ్వనాథాన్ని కలుసుకొనే ప్రయత్నానికి స్వస్తిపెట్టాడు సుబ్బారెడ్డి.

ఎన్నిక దైవంతవరకు గ్రామంలో లేకుండా దూరంగా వుండడమే మంచిదని భావించి రామిరెడ్డి మూడువేలు పారేసి వుంటాడు. ఆ డబ్బుతో ఎన్నడు కన్న పచ్చనోటు చూడ్డానికి.గోడకోని విశ్వనాథం నుపై వచ్చోట్లు చూసేటప్పటికి మూర్ఛ పోయాడు. మానవత్వానికి - పంచితనానికి తావే లేదనుకున్నాడు సుబ్బారెడ్డి.

ఎన్నికల యేంతవరకు యిక్కడే విశ్వనాథాన్ని ఆపేస్తే! హఠాత్తుగా ఆలోచన తట్టింది సుబ్బారెడ్డికి-అతన్ని బలవంతంగా ఎన్నిక లయేంతవరకూ ఆపి అతను తన పక్షాన ఎలాంటి పైఖరి నవలంబిస్తాడో - మూడు వేలు పుచ్చుకొని పైకి తాటస్థ్యం ఎలానటిస్తాడో చూడాలనిపించింది. పదు దినం స్కూళ్ళు డెప్యూటీ యిన్స్పెక్టర్ని కల్పుకొన్నాడు సుబ్బారెడ్డి. ఫలితంగా యిక విశ్వనాథానికి సెలవు పుంజూరుకాలేదు.

తాలు వ్రాసి సుబ్బారెడ్డిని పిలిపించి అన్ని విషయాలు సవ్యంగా హెచ్చరించి, తను ఎన్నికల గొడవనుండి తప్పుకోవాలన్న విశ్వనాథం ఆశలు నెరవేరలేదు. కలపు దరఖాస్తు చిక్కుకాగితాలబట్టకు అర్పితమైంది. సుబ్బారెడ్డి బంధువులూ, ముఖ్యులు ఆ రోజు నుండి యువజన రాత్రి పాఠశాలకు హాజరు కాలేదు. వూళ్ళో ఏవో గుస గుసలు-!! ఆ రోజు వుదయమే స్కూలు కు పోతూ సుబ్బారెడ్డిని కలుసుకుందా మనుకున్నాడు. సుబ్బారెడ్డి యింట్లో లేదు. పాఠశాలనుండి తిరిగి వచ్చేటప్పుడు తిరిగి రామిరెడ్డి వరండా పిలిచింది. వరండా జనంతో నిండుకున్నది. ఎన్నికల కార్యక్రమాలు ముమ్మరంగా సాగుతున్నాయి. ఆ వరండాలో—

రామిరెడ్డి విశ్వనాథాన్ని నేరుగా యింట్లోకి తీసుకపోయాడు. ఏకాంతంగా మాట్లాడ్డానికి. పెడల్పయిన పొడవైన ఖద్దరు లాల్చీ జేబులోంచి వెయ్యి రూపాయల నోట్ల కట్టలను రెండింటిని విశ్వనాథం చేతిలో కుక్కాడు రామిరెడ్డి.

"చూడండి విశ్వనాథంగారూ ! ఒక వారం రోజుల్లోనే ఎన్నికలు. మీ వంద ఓట్లకు రెండు వేల రూపాయిలు. ఓటుకు యిరవై. ఓక్కొక్కరికైనా వందండి - లేదా అంతా మీరైనా వుండుకోండి.ఓట్లు ముఖ్యం మాకు. అంతే !!" గుక్క తిప్పకోకుండా మాట్లాడాడు.

విసురంగా నవ్వుకున్నాడు విశ్వనాథం. రామిరెడ్డి పోరజీకి నోట్ల కట్టలను నెట్టుదిగా స్టూలుమీద గిరవాపెశాడు. తనకు తెలీకుండానే ఆవేశం పెల్లుబికింది.

"రామిరెడ్డిగారు ! మీ రేమో ఓటర్లకు ఖర్చుపెట్టే రెండువేలకు అంతకు కొన్నిరెట్లు ఎక్కువ సంపాదిస్తారు. కానీ మీ డబ్బు తీసుకొని ప్రతి దరిద్రుడూ యింకా దరిద్రుడైపోతాడు ... పాఠశాలలోకి కూచుకపోతాడు... తిరిగి చెయ్యివుప్పుకుని లాగుదామన్నా వీల్లేనంత అగాధాల్లో పడిపోతాడు. ఎర చూపి అజ్ఞానం ప్రాణాల్ని స్వాహాచేసే ఈ తత్వం సామాన్య ప్రజలను గొడ్డలి పెట్టు - నాకు ప్రచారం చేసే హక్కువుంది. నాకు యిష్టమైతే మీ తరపున పుచితంగానే ప్రచారంచేసి వుంటును. దయచేసి మీ డబ్బును దాచుకోండి - కానీ - ఒక్క మాట - డబ్బుతో మానవత్వాన్ని కొనగలరనే మాట మరిపోయేరోజు త్వరలోనే వస్తుంది. అప్పుడు మీ ఆటలు సాగవు-!!" తేపుతించిన ముఖంతో గబగబ కక్కేశాడు. విశ్వనాథం ఆవేశానికి నిర్వెర పోయాడు. రామిరెడ్డి, యింతటి చైతన్యము. ఉద్రేకము అతన్లో దాగివున్నాయని, రామిరెడ్డి కల్లో కూడా వూహించలేదు.

అయినా చిరునవ్వు పైదాలపై చెరిగించుకొని, తన అవమానాన్ని జాత్యాలికంగా కప్పుకున్నాడు. కానీ ఆ చిరునవ్వులో ఎంత విషం దాగివుందో !!

విశ్వనాథం అక్కడ క్షణం ఆగకుండా వచ్చేశాడు. దాన్లో సుబ్బారెడ్డి తన యింటి వసారాలో కూచుని వున్నాడు. మాట్లాడదామని విశ్వనాథం మెట్లెక్కాడు.

విశ్వనాథం తన ప్రత్యర్థి దగ్గర మూడు వేలు లంపం పుచ్చుకొని రామిరెడ్డితో లాలూచీ పడ్డాడనుకున్న సుబ్బారెడ్డి వులుకు పలుకు లేకుండా రుసరుసగా చూస్తూ లోని కెళ్ళి తలుపులు బిగించుకున్నాడు. మూసిన తలుపుల వైపొకసారి చూసి కళ్ళు మూసుకున్నాడు విశ్వనాథం - సుబ్బారెడ్డి గట్టిగా శబ్దంచేస్తూ తలుపులు మూసిన దప్పుడు తన గుండెకు సమ్మెట పోటులా వుంది. విశ్వనాథం బరువెక్కిన హృదయంతో సుబ్బారెడ్డి వసారా మెట్లుదిగి పోయాడు.

తిరిగి సాయంత్రం బడికి బయల్దేరాడు. పీటిపొడవున ఎన్నికల గురించిన కార్యక్రమాలు ఎన్నికలనెపంతో తప్పకుండా తప్పుకు కూతలు కూయకొంటున్నారు కొందమంది. యిళ్ళలోంచి బట్టీపెట్టి కాస్తున్న సారా సౌరభము...విశ్వనాథం మనస్సు చివుక్కుమంది. 'ఈ ప్రజల కెప్పటికీ నిష్కృతిలేదు' - అనుకున్నాడు.

విశ్వనాథం ఎన్నికలను గూర్చి ప్రజల్లో ఒక్కమాటైనా మాట్లాడలేదు. సుబ్బారెడ్డికి తనపైవు ప్రచారం చేయనందుకు విశ్వనాథంమీద కోపం వచ్చింది. డబ్బు పంచుతున్నాడు కాబట్టి తాను ఏవిధంగానైనా గెలవ

ఒక కోరిక

దేశం ఆహారం విషయంలో తన కాళ్ళమీద తాను నిలబడగలుగునట్లు రైతు చేయాలంటే, రైతు తన కాళ్ళ మీద తాను నిలబడ గలుగునట్లు దేశం తగినంత ధన సహాయం చెయ్యాలి.

ముక్తి

(శ్రీ వేదీ తరువాయి)

ఎక్కడన్నా కుదుటకోకపోతే నాకు మనిషి రాడు" అన్నాడు.

అప్పారావు అంతా వింటూ కూచున్న వాడల్లా వెంటనే లేచి ఇంటికి వచ్చాడు. వరహాలు వంచలో కూచునివుంది. పక్కింట్లో నన్యాసి తన యింటిబాకిప్రోకూచుని చుట్ట కాల్చుకుంటూ మాటిమాటికీ నేలమీద ఉమ్మేస్తున్నాడు. అతని పెద్దకూతురు కిటికీ పక్కన నిలబడి ఏదో పనిమీపాట పాడుతున్నది. ఆమె తెల్లలు నిద్రపోతూ బయటికి వినిపించేంత పెద్దగా గురకపెడుతున్నది. పెద్దవలయ్య పట్టుమిషను శబ్దం లీలగా వినబడుతున్నది. కుంటివాడు ఎక్కడికి వెళ్ళాడో మరి, ఆ యింట్లో అలికిడి ఏమీలేదు. లంగాచు ఎస్, సి, సి. దుస్తులతో బదులైన బూట్లు టకటక లాడించుకుంటూ నడిచి వెళ్ళాడు.

వరహాలు తలఎత్తి చూసింది. ఆమె కనుకెప్పులు అప్పారావును చూడగానే బరువుగా వాలిపోయాయి. ఎవరైనా చూస్తున్నారేమోనని చుట్టూ చూసి తర్వాత మెలుగుగు చుమ్మురించినట్టు ఒక నవ్వు నవ్వి లేచి లోపలికి వెళ్ళిపోయింది. అప్పారావు వుదయాలు విరిసిన్నూ హుషారుగా యాలా పేసుకుంటూ మళ్ళీ లోపలికి వెళ్ళాడు.

రత్నం "ఈ ఆడవాళ్ళ మబ్బట్లు యిప్పట్లో తేలేట్టు లేవే "అంటూ పుంజుగా అడుగో! ఇక లాభం లేదు. నిముషంలో పొద్దుగుంకిపోతుంది పైగా. ఇంటో పనులన్నీ అట్టాగే వున్నాయి." అంటూ లేచింది చింతాలు.

చంద్రమ్మ "తాయి" అంటూ కుంకుమ తీసుకువచ్చి చింతాలు నుదుట బొట్టు వుంచింది. చింతాలు ఆమె గడ్డం పుణికి "తొందర్లో కబురు పంపించు వొదినా" అంటూ కదలివచ్చింది.

వెంకట్రావు వారిని సాగనంపేటందుకు వీధి చివరవరకూ నడిచివెళ్ళాడు. రత్నం నెమ్మదిగా "మీవాకు, ఏ దీ అప్పారావు, బాబూరావుగాడితో చెట్టాపట్టాలేసుకుని తిరుగుతున్నాడు. కుర్రాడు అసలే సోదరకంకదా! కొంచెం కనిపెట్టి వుండు" అన్నాడు.

వెంకట్రావు తలవూపి "ఆఁహాఁగే"అన్నాడు. అతడు రోడ్డెక్కి యిద్దర్నీ సాగనంపి వాళ్ళు కనుమూపుమేర దాటిపోయిన తర్వాత క్రిందికి దిగివచ్చాడు. రోడ్డు చివర చెట్టెదాటి, మరి మూగుగు పిల్లలూ 'దెబ్బగోళ' అడుకున్నాడు. అదిచూస్తూ అతడు కొద్ది నిముషాల సేపు నిలబడి పోయాడు.

అప్పారావుకు మంచి అదను దొరికింది.

గలననే వుద్దేశ్యంతో విశ్వనాథాన్ని కాకర్షు చేయలేదు రామిరెడ్డి.

ఎన్నికలరోజు రానే వచ్చింది. ఈ ఎన్నికల్లో ఏ ఒక్కరికీ ఓటు వేయడానికి ఒప్పుకోలేదు విశ్వనాథం మానవత్వం. పాఠశాల్లో ఏర్పరచిన బూతులో తానే మార్కింగ్ క్లర్క్గా పని చేశాడు. పోలింగ్ సాయంత్రానికి ముగిసింది. అందరు యిళ్ళకు పోతున్నారు. డబ్బు తీసుకొని కొంగ ఓట్లు వేసిన నందుకు యిద్దరు వ్యక్తుల్ని బావగారు తున్నారు, ఎవుటి పక్షంవాడు. వారు చేసిన ఆక్రందనలను వినలేక నిండిన మానవత్వంతో ఆడ్డుపడ్డాడు విశ్వనాథం. వారి గాయాలకు ప్రథమ చికిత్స చేశాడు.

మరుదినం ఎన్నికల ఫలితాలు తెలిశాయి. సుబ్బారెడ్డికి అఖండ విజయం లభించింది. విశ్వనాథం స్కూలునుండి వచ్చి యింటో కూచున్న కొద్దిసేపటికి సుబ్బారెడ్డి విజయ వార్త అందింది. అతడు యింట్లోనుండే ఎన్నిక ఫలితాల కోలాహలం విన్నాడు.

రామిరెడ్డి అపజయానికి కారణాలన్నిటినీ కలబోసుకొని మాట్లాడుకున్నారు రామిరెడ్డి వర్గమంతా. చివరికి ఎన్నికల్లో సుబ్బారెడ్డి పక్షపాతియైన విశ్వనాథాన్ని రామిరెడ్డి అపజయానికి కారకుడుగా ఏకగ్రీవంగా ఎత్తి చూపారు. విశ్వనాథంపై రామిరెడ్డి ఉగ్రుడైపోయాడు.

అవును! విశ్వనాథమే కారకుడు తన అపజయానికి!! ఆరోజు రద్దిచ్చే సమయంలోట

"...మానవత్వాన్ని కొనగలరనే మాటను మరిపోయేరోజు త్వరలోనే వస్తుంది. అప్పుడు మీ ఆటలు సాగవు...!!" అన్న మాటలు రామిరెడ్డి చెవుల్లో గింగురుమన్నాయి విశ్వనాథం ప్రవర్తన మొదట్నుంచీ బెట్టుపరిగానే వుంది-కనుక "రామిరెడ్డిగారూ" అప మర్యాదకరంగా సంబోధించాడు.

రామిరెడ్డి ముఖం కందగడ్డ, ప్రూరంగా మారిపోయింది. ప్రతీకారవాంఛతో మండిపోయాడు. "చెడవ బడిపంతులు —

కాళ్ళు విరగ్గొట్టి పడేస్తేసరి. దవిసినట్లు పడుంటాడు.

ఇంట్లోనుండి రావన్నను పిలిచి ఏదో చెప్పాడు చెవిలో.

ఆరోజు సాయంత్రం పాఠశాలకు బయల్దేరాడు. విశ్వనాథం, తన యింటి వెనుకవైపు వున్న కాలువను దాటుతున్నాడు. రామిరెడ్డిచే నియుక్తుడైన వ్యక్తి ఒకడు విశ్వనాథాన్ని ఆటకాయించి బూతులు తిడుతూ బలంగా చెంపపై వొక దెబ్బకొట్టాడు!!

అది విశ్వనాథం మానవత్వానికి మర్మాఘాతం !

విశ్వనాథం కాలవలో పడ్డాడు—

విశ్వనాథం మానవత్వం కాలవలో పడింది!

విశ్వనాథం మానవత్వం కళ్ళు గిర్రున తిరిగాయి...!!! ఎదురుదెబ్బతీయాలని పించింది విశ్వనాథం మానవత్వానికి...! కాని ఆగి ఆలోచించింది.- "ఆ ఎదురుదెబ్బ వెనక తన అనుచుంది పిల్లల భవిష్యత్తు, ఆమాయకురాలైన తన యిల్లాలి జీవితం అంధకారమౌతుందనీ." ఆకర్షణం మీద మనస్సును అదుపులో పెట్టుకొని, అతని రెండవదెబ్బ నుండి ఆపలేనిగా తప్పించుకొని, వేగంగా తన యింట్లోపడి గడియ వేసుకున్నాడు.

అర్ధరాత్రికి రాత్రే- విశ్వనాథం ఐదారు మంది యువక విద్యార్థుల సాయంతో అ కొండలు గడిచి తన సంసారంతో పట్నం చేరుకున్నాడు.!!!

అప్పారావు. అప్పారావు బుర్రలో అప్పటికే కూర్చుని ఆలోచనలో పడ్డాడు. అతనికి తనకాలా నిండుయౌవనాన్ని అక్కా గుర్తుకువచ్చాడు. హఠాత్తుగా అతని కళ్ళలో నీళ్ళు ఉబికి వచ్చాయి. ఆకారణంగా లోపలి నుంచి దుఃఖం పొంగివస్తున్నది. ఆపుకుందామని ఎంతగా ప్రయత్నించినా లాభంలేక అతడు చేకులతో మోహం కప్పుకున్నాడు.

కొద్ది నిముషాల తర్వాతఆమె వచ్చింది. అప్పారావును చూసి ఆశ్చర్య పోయింది. దగ్గరగా వెళ్ళి అతని తలమీద చెయ్యివేసి ఎంతో ప్రేమగా "ఎందుకూ" అని అడిగింది

అప్పారావు మాట్లాడకుండా కళ్ళుకుమరుచుకున్నాడు. ఆమెమాత్రం మళ్ళా ఏమీ అడగలేదు. ఇద్దరూ ఒకరి కెదురుగా ఒకరు కూర్చుని వున్నారు, ఆమె చూపంతా ఉండి ఉండి అతని వంక చూస్తున్నది. అప్పారావుకు 'ఇది' అని చెప్పరాని ఆనందాతిశయం ఏదో కలుగుతున్నది. అతడుకూడా వుండి వుండి ఆమెవంక చూస్తున్నాడు.

ఉన్నట్టుండి ఆమె లేచింది. అద్దంవున్న బల్లదగ్గరగా నడిచిపోతూ "పైమెంత అయిందమ్మా" అని అడిగింది.

అప్పారావు వాచీవంక చూసుకుని "మూడుగంటలకు పదినిముషాలు తక్కువ" అని చెప్పాడు.

"అయితే పరోక్ష సలుపై నిముషాలు గడవాలన్నమాట." అన్నదామె లెక్కవేసుకుని కూర్చుంటూ అప్పారావు "అంతే" అన్నాడు.

ఇద్దరూ కొద్ది క్షణాలు నిశ్శబ్దంగా కూర్చున్నారు. ఆమె ఉన్నట్టుండి "ఇందాక ఎందుకుఅట్లా ఏడ్చావు" అని అడిగింది.

అప్పారావులేచి "ఏమీలేదు. మా అక్కాదూ జ్ఞాపకం వచ్చాడు," అన్నాడు.

ఆమె నవ్వుతూ "వట్టే!" అని అడిగింది.

అతడు బాధగా మోహం తిప్పుకుని "మా అక్కాడు రాన్నుబొచ్చే రోజులు. మా బావ మొన్న మొన్ననే జైలు నుంచి విడుదలై వచ్చాడు. ఉన్నకొని పూడిపోయింది. మళ్ళీ పనిబారకనేలేదు. ఇల్లుగడవటంకూడా కష్టంగావుంది. నా దగ్గర డబ్బుంది. అది వాళ్ళకుముట్టుకోలేదు. అదంతా అన్యాయంగా సంపాయించానని మా బావకు కోపం" అన్నాడు.

"అంత బంగారు కొండ అయితేమీ మీబావజైలుకెందుకు వెళ్ళాడు అని అడిగింది ఆమె హేళనగా.

అప్పారావుకు కొంచెం కోపంవచ్చింది. కొన్ని గంటల క్రితం వరకూ కనీసం తామిద్దరూ ఒకరినొకరు చూసుకోను గూడా లేదు. అంతలోనే అటువంటి ప్రశ్నవేసిన ఆమె సాహసం అతనికి చిరాకుకలిగించింది.

"మా బావసుగురించి నీకేమి తెలీదు. ఎంతమంచివాడో చెప్పాలంటే కూడా నేను తగను. నిజానికి అటువంటి మంచివుసికి రాగూడదని చెడ్డవేళ వచ్చింది. సారా ట్యూబులు రికాల్ చేసుకొని తొక్కుకు పోతూవుండగా పట్టుబడ్డాడు. తర్వాత ఆ అడవిలోని మనిషికాదు రాక్షసి. నేరంఅంతా మా బావమీదికి తోసి తప్పుకుంది. అందుకని అన్యాయంగా జైలుకుపోయాడు. అదీ అసలు సంగతి" అని చెప్పాడు.

ఆమె వింటూ కూచున్నది. గదిలో లైటుబుట్టూ పురుగులు తిరుగుతున్నాయి. పక్కగదులలో ఎక్కడో ఎవరో పసిపిల్ల ఏడుస్తున్నది.

అప్పారావు అటూయిటూ కొంతసేపు పచార్లుచేసి తర్వాత కూచున్నాడు. ఒక్కక్షణం ఆగి "ఇందాక నన్ను గురించి ఏదో విన్నానన్నావు. చెబుతానని చెప్పనేలేదు... ఏమిటది ?" అని అడిగాడు.

ఆమె మళ్ళీ నవ్వింది. ఆమె నవ్వుతూ వుంటే అప్పారావు తన అక్క గుర్తు వచ్చింది, అతడు ఖిన్నావదనంతో అలాగే కూచున్నాడు.

ఆమె నవ్వడం ఆపి "బాబూరావు ఎవర్ని గురించీ గొప్పగాచెప్పడు. ఇటువంటి విషయాలలో అతన్ని మించినవాళ్ళు యీ వూళ్లో లేరనికూడా అతనికి గర్వం. అయితే నువ్వన్నట్టు అతని తలదన్నే అప్పారావు, ఒకసారి నేనన్నే నువ్వు ప్లాట్ ఫారం మీద వచ్చాక్ల చేస్తున్నావుట..."అంటూ ఏదో చెప్పబోయింది.

అప్పారావు బిడియపడకూ నవ్వితేటలు వూపుతూ "చెప్పనక్కరలేదులే" అన్నాడు.

ఆమె యింకా నవ్వుతూ "అదికాదయ్యా! ఇదినిదాన్ని గురించికాదు నేను చెప్పేది. వరే...అర్థం...నీకు తెలీదు కాబోలు... ఆ కుర్రవాడెవరో తెలుసా! మన బాబూరావు గారి కొడుకే. పెద్ద ప్రబుద్ధుడులే. కాస్త యినా తెలివితేటలులేవు. పట్టీబుర. ఆరోజున నువ్వు బుధర్ వేసుకున్నది వాణ్ణే. నాకు తలుచుకుంటే బలే హాయిగా వుంటుంది లే...లేకపోతే యీ బాబూరావు కెంత గర్వమనుకున్నావు ? అబ్బో! తనకుమించిన బుర దేశంలోనే లేదనేవాడు. ఆనాడు చూడాలి మొహం...తెల్లగా పాలిపోయింది. తళుకనుకుతోకు/అవిహోవలం, పాపాలాట్టూ పీళ్ళ ముగ్గుర్నీ భూమిమీద వుంచితే పంటలు పండవే ... ఆకాశంలో వుంచితే బానలు కురవ్వు..." అన్నది.

అప్పారావుకు అనాటి వ్యవహారమంతా కళ్ళకు కట్టినట్టయింది. ఆతని జేబులు ఆరోజు కేవలం ఖాళీ, జేబులో డబ్బు లేకపోతే అతనికి విద్యుత్కిన్నట్టుండిన విషయం కూడ నిజమే, ఆనాడు స్టేషన్ ప్లాట్ఫారం మీద అతడు గద్దలా చూస్తూ ప్యాంటు జేబులలో చేతులుంచుకుని అటూ యిటూ తిరుగుతున్నాడు. అంతలో అతని దృష్టిని పుస్తకాలషాపుముందు నిలబడివున్న ఒక పద్దెనిమిది పందొమ్మిదేళ్ళ కుర్రవాడు ఆకర్షించాడు, అతడు నల్లగా పొడుగ్గా పుర్నాడు, ఖరీదైన దుస్తులు ధరించి వున్నాడు, ఒంటరిగానే వున్నాడు. దగ్గరికి వెళ్ళి పరిశీలనగా చూస్తే అతడు తిరిగేస్తున్నవన్నీ సినిమా పత్రికలే, అతడు కొన్ని పత్రికలు సినిమా పత్రికలు కొన్నాడు మీనా .అతని పెరిలిన్ బొక్కా జేబులో పరిచయాలయిన నోట్లు కనిపెట్టేందుకు పెద్దనిత దృష్టి అక్కర్లేకపోయింది. అప్పారావు నెమ్మదిగా అతనితో మాటలు కలిపాడు. తర్వాత యిద్దరూ ఒక సినిమినిముషాలసేపు మాట్లాడుకున్నారు. అన్నీ సినిమాల సంగతులే. అప్పారావు అక్కుర్రవాణ్ణి గురించి

గ్రామీణ స్వాతంత్ర్యం రూకవిలువ తగ్గింపు

(శ్రీ వేదీ తరువాయి)

కరళత్తులు అధికారంలోకి రాకుండా చేసే టందుకు నిలవలేకోలేదు. ప్రజాతంత్ర పద్ధతిలో సంపాదించిన న్యాయమయిన స్థానాన్ని అభివృద్ధికర శక్తులకు నిరాకరించాడు, సీ. ప్రో. పార్టీ అధ్యక్షుడు జైలునుంచి వచ్చిన నిరాదాన్ని పార్టీ ఆమోదించింది.

"స్వాతంత్ర్యం తీసుకొందాం, కాని ఉత్పత్తి వాటుపడ్డు."

ఆ పద్ధంగా సీ. ప్రో. పార్టీ నాయకుడు చెడిగన్ పార్టీ సభ్యులా, సామ్యవాదులపలా ఆలోచనలను ప్రతిధ్వనించాడు. బ్రిటిష్ పరిపాలన నాసమాత్రంగా నైనా మనుగడ సందుకు సంతోషం ప్రకటించాడు. కాని, నిజమైన స్వాతంత్